Coromandel
FUTURE POSITIVE

Coromandel International Limited
'Coromandel House', 1-2-10, Sardar Patel Road,
Secunderabad - 500 003, Telangana, India.
Tel: 91-40-2784 2034 / 2784 7212 Fax: 91-40-2784 4117
E-mail: mail@coromandel.murugappa.com
CIN: L24120TG1961PLC000892
Website: www.coromandel.biz

June 15, 2017

National Stock Exchange of India Limited
Exchange Plaza, 5th Floor, Plot No.C/1,
G Block, Bandra-Kurla Complex, Bandra (E)
Mumbai - 400 051

BSE Limited
P J Towers, Dalal Street,
Fort, Mumbai – 400 001.

Dear Sirs,

Scrip Code: COROMANDEL/506395

Sub: Disclosure under Regulation 30 of the SEBI (Listing Obligations & Disclosure Requirements) Regulation, 2015

With the reference to captioned subject matter, we enclose a copy of the Notice published in the newspapers, in connection with transfer of shares to the Investor Education and Protection Fund (IEPF), pursuant to the Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Amendment Rules, 2017.

We request you to take the same on your record and acknowledge the receipt of the same.

Thanking you,

Yours faithfully,
For Coromandel International Limited

P Varadarajan
Company Secretary

COROMANDEL INTERNATIONAL LTD. SEC'BAD-3

murugappa

IN BRIEF

Sebi allows recording of NDUs in depository system

The Securities and Exchange Board of India (Sebi) on Wednesday allowed depositories to offer a system for capturing and recording the non-disposal undertaking (NDU). An NDU involves shares being transferred to a new demat account without change in the beneficial ownership with an undertaking that the transferee would not sell those shares. At times, special purpose vehicles are floated to such share transfers to avoid making any disclosures. Currently, there is no framework to capture the details of NDU in the depository system. PTI

CBI carries out searches in bank fraud case of ₹184 cr

The CBI on Wednesday carried out searches at 10 locations in a multi-city operation after registering a case against a general manager of IDBI Bank and seven others for allegedly cheating Union Bank of India to the tune of ₹184 crore. The agency has registered a case on the complaint of Union Bank of India against private individuals Ashish Jhunjhunwala, Naveen Gupta, Ayush Lohia, Lalit Mohan Chatterjee, Bimal K Jhunjhunwala, who were all directors of Ramsarup Industries. PTI

DIPP to discuss procedure for FDI proposals today

The industry department will discuss the draft standard operating procedure (SOP) for clearing foreign investment proposals with other departments, including revenue and economic affairs, on Thursday. The standard operating procedure is being finalised after the abolition of Foreign Investment Promotion Board (FIPB), which was clearing FDI proposals earlier. The Department of Industrial Policy and Promotion has circulated the draft document to all departments. PTI

CCI to empanel agencies to assess economic laws

Competition Commission of India (CCI) will rope in institutions to carry out competition assessment of economic legislations as part of its continuing efforts to curb possible unfair business ways. PTI

Central Bank of India under RBI's lens

Public sector Central Bank of India has been placed under the RBI's watchlist on Prompt Corrective Action owing to high bad loans and negative return on assets. PTI

Banks voice concern over stress in telecom sector

PRESS TRUST OF INDIA
New Delhi, 14 June

Four major lenders, including State Bank of India (SBI) and HDFC Bank on Wednesday voiced concerns over "stress" in the telecom sector and flagged possibility of defaults by debt-laden operators at a meeting with an inter-ministerial group.

The group, constituted to suggest policy reforms in the telecom sector, asked the banks to come back with more information like level of exposure to telecom sector and extent of "stress" in the next meeting, an official who was present in the meeting told *PTI*.

"They (the banks) say that the sector may be in stress and there can be defaults ... We have asked the banks for more data," said the official after emerging from the two-hour long meeting with the lenders.

Punjab National Bank and Axis Bank are the two other lenders that attended the IMG meeting on Wednesday. The IMG may meet these banks once more but the date for the same has not been finalised yet. The group, comprising officials from telecom and finance ministries, is meeting operators and lenders to discuss financial difficulties faced by the telecom industry, whose debt burden stands at a whopping ₹4.6 lakh crore.

A bank official said SBI's exposure to telecom companies is in the range of ₹80,000 crore

One of the officials said that SBI's exposure to telecom companies is in the range of ₹80,000 crore.

An executive of PNB said that if revenues of operators have come down "a solution has to be found", but remained tight lipped about the measures that the bank proposed in the meeting.

Last month, SBI chairman Arundhati Bhattacharya in a letter to the Telecom Secretary had stated that the stress in the telecom sector has reached "unsustainable levels".

"The stress in the sector has reached highly unsustainable levels after the entry of new players and launch of free services which led to erosion of topline and Ebidta (earnings before interest, taxes, depreciation and amortisation) of the telecom service providers," the letter had said. The letter had noted that the total Ebidta in the sector on an annualised basis is ₹65,000 crore, which is "clearly unsustainable" for debt of more than ₹4 lakh crore. The earnings before interest, tax, depreciation and amortisation or Ebidta is a measure of a company's operational performance.

SBI had also sought immediate and large scale intervention to "stem the slide". The inter-ministerial group is next scheduled to meet the big three operators, Airtel, Vodafone and Idea Cellular, on June 16.

The panel has already met senior executives from Reliance Jio, Reliance Communications, Tata Teleservices and Aircel. It has held discussions with telecom PSUs Bharat Sanchar Nigam and Mahanagar Telephone Nigam too this week. Meanwhile, the telecom regulator will meet all the operators on Thursday to understand the financial difficulties being faced by the industry and measures that can be taken to ease the situation.

The incumbent operators have been vocal about the onslaught of free voice and data offers by the aggressive newcomer Reliance Jio (RJio), and its impact on the industry's revenue in FY2016-17.

Incidentally, India, with over 1.16 billion mobile users is the second largest telecom market in the world, after China.

But, telecom operators lament they are facing pressure on income and profitability on account of competition intensified by the entry of RJio — owned by Mukesh Ambani.

Last month, Idea Cellular reported a consolidated loss of ₹325.6 crore in the three-month period ended March 2017, hurt by the severe tariff war.

DEBT RISING BUT PROFIT DIVING FOR MANY LARGE FIRMS

Credit Suisse tracks some large companies that are also highly indebted. The brokerage calls these companies 'House of Debt'. According to the agency, the debt to Ebitda (earnings before interest, tax, depreciation and amortisation) ratio for many of these companies is more than 10 times, but profitability in most of these has sharply deteriorated. This shows these firms will struggle to service their debt to banks. Many of these firms have already caused bad debts in banks. The RBI's insolvency proceedings could be directed against some of these highly indebted companies. "Even in the larger stress loans, the companies need a 30-80% reduction in interest burden to get to an interest cover of 1X, at current profitability," the brokerage said in its report. Videocon, Electrosteel Steels and Bhushan Steel are some of the firms on its list. BS Reporter

DEBT TO EBITDA>10X FOR MANY FIRMS



WITH LOSSES WIDENING IN FY 17



Source: Credit Suisse

30–80% REDUCTION IN INTEREST BURDEN NEEDED



Source: Company data, Credit Suisse estimates

70% of rail tickets on Paytm from smaller cities

SHINE JACOB
New Delhi, 14 June

Recent data by Paytm show about 70 per cent of all train tickets booked on e-payment platform Paytm was from tier-II and tier-III cities.

While the average ticket size in tier-I cities was ₹530, it was ₹350 in tier-II ones. "In recent months, Paytm has witnessed an exponential growth in ticket sales, with more than 10 million tickets sold in financial year 2017. Our five biggest tier-II and tier-III markets are Ahmedabad, Kanpur, Chandigarh, Varanasi and Allahabad. This year, the firm is aiming to be the country's largest destination for all travel booking needs," the report said. Paytm is the first horizontal e-commerce (one that connects buyers and sellers across different sectors or regions) company to enter into the travel business. Abhishek Rajan, vice-president of Paytm, said: "Our goal is to make ticket booking simple and accessible for every Indian." The preferred routes this summer, the report, says, are New Delhi-Lucknow, Visakhapatnam-Secunderabad, New Delhi-Kanpur, Chennai-Bengaluru, Ahmedabad-Surat and Pune-Solapur.

సీఎంగారూ..పుప్పాల్‌గూడ భూములు కాపాడండి

హైదరాబాద్, ఆంధ్రప్రభ సిఎం గారూ.. మీకు దండం పెడతా. పుప్పాలగూడలో 958 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 198 ఎకరాలకు ఇటీవల కోర్టు జడ్జిమెంట్ ఇస్తే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అదే డైరెక్షన్ ప్రకారం మిగిలిన 750ఎకరాల భూమి స్వాధీనం చేసుకుని.. రూ.50వేల కోట్ల సంపద కాపాడండి అని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీజేపీ సీనియర్ నేత నాగం జనార్ధన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రత్యేకంగా లేఖ కూడా పంపుతున్నానన్నారు. బుధవారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే భూముల వ్యవహారంపై సీబీఐ విచారణకు ఆదేశించాలన్నారు. కుంభకోణాల్లో పార్టీ సెక్రటరీ జనరల్ కెకె, డిఎస్, మరికొందరు పెద్దలు ఉన్నట్లు తేలినందున చర్యలకు వెనుకాడి అంగుళం భూమి కూడా పోలేదు, నష్టం జరగలేదు అని స్టేట్‌మెంట్లు ఇస్తున్నారన్నారు.

సిన్హా కమిటీ సిఫార్సులు బహిరంగపరచాలి: ఇంద్రసేనారెడ్డి

రాష్ట్రంలో భూములు అన్యాక్రాంతం కాకూడదని చెబుతూ ప్రభుత్వం నియమించిన సిన్హా కమిటీ సిఫార్సులను బహిరంగపరచాలని బీజేపీ రాష్ట్ర నేత నల్లు ఇంద్రసేనారెడ్డి డిమాండ్ చేశారు.భూముల అక్రమాలు, అధికారులు.. నాయకుల పాత్రపై సిన్హా 18 సిఫార్సులు చేసినా ఆ నివేదికను తొక్కిపెట్టారన్నారు. ఈ నివేదికను బహిరంగపరిచి బాధ్యులైన వారందరిపై చర్యలు తీసుకోవాలన్నారు.

కుంభకోణమే జరగలేదా?: రేవంత్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కళ్ళ ముందు బలమైన సాక్ష్యాలు కనిపిస్తున్నప్పటికీ ఎప్పటిలాగానే మసిపూసి మారేడుకాయ చేసేలా అబద్దాలను నిజమని నమ్మించేలా మాట్లాడడం తగదన్నారు. అసలు భూ కుంభకోణమే జరగలేదని, ప్రభుత్వానికి ఒక్క రూపాయి నష్టం కాలేదని సిఎం కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో తెరాస నాయకులు, మంత్రుల పాత్రగానీ లేదని కేసీఆర్ భావిస్తే తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఐకేపీ, వీఓఏల ఎంపికలో

మితిమీరిన రాజకీయ జోక్యం

- గ్రామైక్య సంఘం మహిళలతో కుమ్మక్కు
- చేతులెత్తేసిన ఐకేపీ సిబ్బంది
- అమాయకులను పక్కన పెడుతున్న వైనం
- కుప్పలు తెప్పలుగా సెర్ప్‌కు ఫిర్యాదులు
- తమకు సంబంధం లేదంటున్న అధికారులు
- బలవుతున్న అర్హులైన అభ్యర్థులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలో ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ)లో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీఓఏ)ల పోస్టులకు గ్రామాల్లో భలే గిరాకీ పెరిగింది. రాష్ట్రంలో ఎక్కడ ఖాళీ లుంటే అక్కడా రాబందుల్లాగా రాజకీయ నాయకులు వాలుతున్నట్లు సమాచారం. తమకు సంబంధించిన అభ్యర్థులను నియమించుకునేందుకు చోటా మోటా నాయకులు పోటీపడుతున్నట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో నేరుగా ఎమ్మెల్యేల ద్వారా ఐకేపీ సిబ్బందికి ఫోన్లు చేయిస్తున్నట్లు తెలిసింది. కొంతమంది ఏకంగా గ్రామైక్య సంఘంలోని మహిళలతో తీర్మానం ఇచ్చేందుకు బేరసారాలు నడిపిస్తున్నట్లు సమాచారం. ఈ చదరంగంలో అర్హులైన అభ్యర్థులు బలౌవుతున్నట్లు తెలిసింది. గతంలో ఎలాంటి గౌరవ వేతనం తీసుకోకుండా పనిచేసిన అమాయకులను పక్కకు నెట్టేస్తున్నట్లు సమాచారం. దీంతో అర్హులైన అభ్యర్థులు తమకు న్యాయం చేయాలని సెర్ప్ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే లేరని తెలిసింది. వీఓఏల ఎంపికలో తమకు సంబంధం లేదని గ్రామైక్య సంఘ సభ్యులు ఇచ్చిన తీర్మానమే ఫైనల్ అని చెప్పి చేతులు దులుపుకుంటున్నట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో ఐకేపీ సిబ్బంది రాజకీయ నాయకులతో కుమ్మక్కైనా సెర్ప్ అధికారులు పట్టించుకోవడం లేదని తెలిసింది. ఆధారాలు చూపించినా కూడా తమకు సంబంధం లేదని వ్యవహరిస్తున్నారని అభ్యర్థులు చెబుతున్నట్లు తెలిసింది.

ఇటీవల వీఓఏలకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు నెలకు రూ.3000లు వేతనం ఇవ్వనున్నట్లు ప్రకటించడంతో గ్రామాల్లో పోటీ చాలా పెరిగిందని తెలిసింది. దీంతో అన్ని అర్హతలుండి అమాయకులు బలౌవుతున్నట్లు తెలిసింది. వీరికి రాజకీయ నాయకుల అండ లేకపోవడంతో వారికి అవకాశం రావడం గగనంగా మారినట్లు సమాచారం. దీంతో ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే ప్రజావాణిలో అయా గ్రామాల్లో తమకు అన్యాయం జరిగిందని ఫిర్యాదులు చేస్తున్నట్లు సమాచారం. గతంలో కొంత కాలం జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. కానీ ఈ సమస్యలు మరింత పెరగడంతో పెద్దగా పట్టించుకోవడం లేదని తెలిసింది. దీంతో సెర్ప్ కార్యాలయానికి అభ్యర్థులు క్యూ కడుతున్నట్లు సమాచారం.

వీఓఏలకు వేతనాలను ప్రభుత్వం నిర్ధారించడంతో వారికి జాబ్ చార్టును రూపొందించే పనిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కానీ గ్రామాల్లో పరిస్థితి వీఓఏల నియామకంపై పలు ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిసింది. దీనిపై ఇప్పటి వరకూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు ఎలాంటి ఆదేశాలను జారీ చేయలేదని తెలిసింది. మే నెల ఒకటో తేదీ నుంచి వీఓఏలకు వేతనాలను వర్తింపజేయనున్నట్లు సీఎం కేసీఆర్ వెల్లడించిన విషయం తెలిసిందే. కానీ దీనిపై కూడా ఇప్పటి వరకూ ఎలాంటి ఉత్తర్వులు రాలేదని తెలిసింది.

ఇదిలా ఉండగా పాత మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వీఓఏ ఫిర్యాదులు చాలా వచ్చినట్లు సమాచారం. ఈ ఫిర్యాదులను పరిష్కరించడంలో ఐకేపీ సిబ్బంది పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. గ్రామ సంఘాల సమావేశాలు జరిపేందుకు వీలుకాని పరిస్థితి తలెత్తినట్లు తెలిసింది. గ్రామ సంఘం సమావేశం పెడితే అయా గ్రామాల్లోని రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నట్లు తెలిసింది. దీంతో ఈ నియామకాలకు ఒక నిర్దిష్టమైన నిబంధలను జారీ చేయాలని పలువురు భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పల్లె పౌరసమగ్ర సేవా కేంద్రాల నిర్వహణకు వీలేజ్ లెవల్ ఎంటర్‌ప్యూనర్ (వీఎల్ఇ)ల నియామక ప్రక్రియ పద్ధతిని అమలు చేసిన బాగుంటుందని పలువురు భావిస్తున్నట్లు తెలిసింది. ఎలాంటి పద్ధతి లేకుండా నియామకాలు చేయాలనుకుంటే ఇబ్బందులు తప్పవని పలువురు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం.

పార్థసారథి బెయిల్ పిటిషన్ కొట్టివేత

.హైదరాబాద్, ఆంధ్రప్రభ : మియాపూర్ భూముల రిజిస్ట్రేషన్ కుంభకోణం వ్యవహారంలో కూకట్‌పల్లి పోలీస్ ఠాణాలో తనపై దాఖలైన రెండు ఎఫ్ఐఆర్‌లను కొట్టి వేయాలంటూ పి.ఎస్.పార్థసారథి హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గాప్రసాద్ ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టి, ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. మియాపూర్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో తనపై దాఖలైన క్రిమినల్ కేసులను కొట్టేయాలని అభ్యర్థిస్తూ ట్రినిటీ ఇన్‌ఫ్రా వెంచర్స్ లిమిటెడ్ డైరెక్టర్ పిఎస్ పార్థసారథి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వేదుల వెంకటరమణ వాదనలు వినిపిస్తూ...కూకట్‌పల్లి పోలీస్ ఠాణాలో రెండు కేసులు నమోదు చేశారన్నారు. ఒకే నేరంలో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే అధికారం పోలీసులకు లేదన్నారు. అందువల్ల పిటిషనర్‌ను అరెస్టు చేయకుండా స్టే మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్ పిటిషన్లను కొట్టివేశారు.

అవకతవకలు లేవంటే ఎట్లా?

రాజకీయ జేఏసీ విమర్శ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : భూ కుంభకోణాల అంశంలో ప్రభుత్వం తప్పులు జరగలేదంటూనే, సిబిఐ విచారణ అవసరం లేదంటూనే భూ రిజిస్ట్రేషన్లలో తలెత్తిన అవకతవకల జాబితాను విడుదల చేసిందని తెలంగాణ ఐక్యకార్యాచరణ కమిటి (టీ.జాక్) ధ్వజమెత్తింది. ఇందులో మొదటిది, పాత జాగీరుదార్ల పేర్లతో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని ముఖ్యమంత్రి మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో గుర్తించిన విషయాన్ని టి.జాక్ ప్రస్తావించింది. భూ ఆక్రమణల్లో ప్రభుత్వ యంత్రాంగం పాత్ర ఉందన్న విషయం స్పష్టంగా కనిపిస్తోందని, చాలా మంది రాజకీయ నాయకులు, అధికారులపై ఒత్తిడితెచ్చి భూములను కబ్జా చేసుకుంటున్నారని కూడా ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో తేటతెల్లమైందని పేర్కొంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాజకీయ జేఏసీ కొన్ని అంశాలు, నిర్ణయాలకు సంబంధించి ప్రభుత్వాన్ని నిలదీస్తోంది. భూముల ఆక్రమణలకు పాల్పడిన వారు ఏ స్థాయిలో ఉన్నా వివరాలను బహిర్గతం చేయాలని జేఏసీ చైర్మన్ కోదండరాం డిమాండ్ చేశారు. భూ ఆక్రమణలపై సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని, నిష్పక్షపాతంగా విచారణ జరగకుంటే అనేక మంది తప్పించుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆక్రమణలకు కారణాలను వెలికితీసి వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కుంభకోణాలతో నష్టం లేదని ఎలా అంటారు?

- కేసీఆర్ ప్రకటనపై కాంగ్రెస్ ఫైర్
- బేరసారాల తర్వాతే క్లీన్‌చిట్ ఇచ్చారు
- అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరగాలి
- భూస్కాంలపై ఢిల్లీలో ఫిర్యాదు చేస్తాం
- ఉత్తమ్, జానా, షబ్బీర్ హెచ్చరిక
- మియాపూర్ భూముల సందర్శన

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : టీఆర్ఎస్ సర్కార్ భూ కుంభకోణాలపై ఢిల్లీకి వెళ్లి ప్రధాని, హోంశాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. వేల కోట్ల భూకుంభకోణాల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్కపైసా కూడా నష్టం లేదని సీఎం కేసీఆర్ ఎలా చెబుతారని ప్రశ్నించింది. ప్రభుత్వం తన పారదర్శకతను నిరూపించుకునేందుకు సీబీఐ దర్యాప్తుకు ఆదేశించకపోతే ప్రజలే ప్రజాకోర్టులో శిక్షిస్తారని హెచ్చరించింది. న్యాయస్థానం పర్యవేక్షణలో భూముల కుంభకోణంపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసింది. భూములను అక్రమంగా బదలాయించి కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఫిరాయింపులకు టీఆర్ఎస్ పాల్పడిందని ఆరోపించింది. టీపీసీసీ అధ్యక్షుడు ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో సీఎల్పీ నాయకుడు కె జానారెడ్డి, శాసనమండలిలో విపక్ష నాయకుడు మహ్మద్ అలీ షబ్బీర్, పీసీసీ మాజీ అధ్యక్షుడు వి హనుమంతరావుతో పాటు ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకరరెడ్డి, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తదితరులు మియాపూర్ భూములను బుధవారం పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఉత్తమ్, జానా, షబ్బీర్ మాట్లాడారు.

ఉత్తమ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన నేతలు, కాంట్రాక్టర్లపై దుమ్మెత్తిపోసిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం వారికంటె దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ సర్కార్ పాలనలో భూ కుంభకోణాలకు అంతులేకుండా పోతోందని, సీఎం కేసీఆర్ కనుసన్నల్లోనే ఈ వ్యవహారాలు నడుస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో భూకుంభకోణాలు జరుగుతుంటే వాటి వల్ల ప్రభుత్వానికి ఒక్క పైసా కూడా నష్టం లేదనే అధికారం కేసీఆర్‌కు ఎవరిచ్చారు? కేసీఆర్ వ్యాఖ్యలతో దర్యాప్తు నీరు గారిపోదా? హఫీజ్‌పేట్, మియాపూర్, ఇబ్రహీంపట్నం, శంషాబాద్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను గోల్డ్ స్టోన్ ప్రసాద్ ద్వారా భూముల రిజిస్ట్రేషన్లు చేయించడం వాస్తవం కాదా? భూకుంభకోణంపై సమీక్షా సమావేశానికి ఎంపీ కవిత ఏ హోదాలో వెళ్లారు ? హఫీజ్ పేట్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్రిష్ణారావుకు 10 ఎకరాల భూమి కట్టబెట్టడం వాస్తవం కాదా? అదే ప్రాంతంలో కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ కూతురు కవితకు 4 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయించడం వాస్తవం కాదా? కేసీఆర్ కుటుంబీకులకు 36 ఎకరాలు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించడం అబద్ధమా? గోల్డ్ స్టోన్ పార్థసారథికి కేశవరావుకు సత్సంబంధాలు ఉన్న విషయం వాస్తవం కాదా? అని ఉత్తమ్ ప్రశ్నించారు.మరొక రాజ్యసభసభ్యుడు డి. శ్రీనివాస్‌కు భూములు కట్టబెట్టడం అవాస్తవమా? అదే విధంగా, కూకట్‌పల్లిలో కేసీఆర్ కుటుంబీకులు సర్వేనంబర్ 163లో 4 ఎకరాల భూమిని బినామీలపై మార్చుకోవడం వాస్తవం కాదా? డిప్యూటి సీఎం మహమూద్ అలీ రూ. 50 కోట్లు విలువ చేసే 2 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవడం అబద్ధమా? ఖమ్మంలో కోట్ల విలువైన స్థలాన్ని కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కు అక్రమంగా కట్టబెట్టలేదా? దాని కోసం జీవోలనే మార్చాలేదా? ఐఏఎస్ అధికారి ఎస్‌కే సిన్హా భూములపై రూపొందించిన నివేదికను ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదు? ప్రభుత్వం దారాధత్తం చేసిన భూములను వెంటనే స్వాదీనం చేసుకోవాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారంపై న్యాయస్థానం పర్యవేక్షణలో సీబీఐ దర్యాప్తు జరిపించాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు. లేదంటే ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి, హోంశాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని ఉత్తమ్ వెల్లడించారు.

పారదర్శకతను నిరూపించుకోవాలి: జానా

భూముల కుంభకోణాల వ్యవహారంలో సీబీఐ దర్యాప్తుకు ఆదేశించి ప్రభుత్వం తన పారదర్శకతను నిరూపించుకోవాలని జానారెడ్డి డిమాండ్ చేశారు. ఉత్తమ్ చేసిన డిమాండ్లను తాము చేసినట్లుగానే భావించాలని కోరారు. ప్రజాస్వామ్య పద్ధతిలో విచారణకు ఆదేశిస్తే ప్రభుత్వానికి గౌరవప్రదంగా ఉంటుందని అన్నారు.

నేడు గవర్నర్‌కు ఫిర్యాదు

మియాపూర్‌తో పాటు ఇతర భూముల కుంభకోణంపై విచారణకు ఆదేశించాలని కోరుతూ గురువారం రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్‌ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు. ఉదయం 11గంటలకు గవర్నర్‌ను కలవనున్నట్లు తెలిపారు.

పిచ్చోని చేతిలో రాయి : షబ్బీర్

రాష్ట్రంలో భూకుంభకోణాలు, ఎంసెట్ స్కాంలు, గ్యాంగ్‌స్టర్ నయీం వ్యవహారాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయి ఉన్నట్లుందని అనిపిస్తోందని షబ్బీర్ అలీ ఆరోపించారు. వి హనుమంతరావు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ మాటల గారడీని పక్కనబెట్టి ప్రజల కోసం పని చేయాలని కోరారు. మియాపూర్ భూములను పరిశీలించిన వారిలో పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్‌కుమార్, అధికార ప్రతినిధులు అద్దంకి దయాకర్, కొనగాల మహేష్, రేగులపాటి రమ్య, ఇందిరా శోభన్, ప్రధాన కార్యదర్శులు బొల్లు కిషన్, బక్కా జడ్సన్ తదితరులు ఉన్నారు.

భూములు వాపస్

- సేల్ డీడ్ రద్దు చేసుకుంటున్నా: కేకే ప్రకటన



హైదరాబాద్, ఆంధ్రప్రభ : వివాదాస్పద భూమి కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం హఫీజ్‌పూర్‌లో కెకె కుటుంబ సభ్యులు కొనుగోలు చేసిన 38ఎకరాల భూమి వ్యవహారం వివాదాస్పదమైన నేపథ్యంలో ఈ సేల్‌డీడ్ రద్దు చేసుకుంటున్నట్లు ఎంపీ కె.కేశవరావు బుధవారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. విర్గో గ్లోబల్ మీడియా లిమిటెడ్ నుండి తాము ఈ భూమిని కొనుగోలు చేశామని, ఈ ఒప్పందాన్ని రద్దుచేసుకుని తమ డబ్బుతమకు వడ్డీతో సహా చెల్లించమని కోరుతామన్నారు. వీటితో పాటు తమ ప్రతిష్టకు జరిగిన నష్టానికి పరిహారం కోరుతామన్నారు. తమ కుటుంబ సభ్యులు పూర్తి డబ్బును వడ్డీతో సహా కోరుకుంటున్నారని, దీనికి సంబంధించి కోర్టు నోటీస్ త్వరలోనే విర్గో సంస్థకు పంపుతామన్నారు. ప్రభుత్వ ప్రతిష్టకు మచ్చ రాకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

కారు నెం.కోసం రూ.7.77 చెల్లించిన బాలకృష్ణ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సినీనటుడు బాలకృష్ణతన బెంట్లీకారు కోసం 0001 నెంబర్‌ను రూ. 7.77 లక్షలు చెల్లించి సొంతం చేసుకున్నారు. గతంలో జూనియర్ ఎన్టిఆర్ కూడా తన కొత్త కారు కోసం 9999 నెంబర్‌ను రూ.11 లక్షలతో సొంతం చేసుకున్నారు. ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో బుధవారం ఫ్యాన్సీ నెంబర్ల వేలం పాట జరిగింది. ఫ్యాన్సీ నెంబర్ల వేలంలో ఆర్టీఏకు ఒక్క రోజులోనే రూ. 30.34 లక్షల ఆదాయం వచ్చింది. టిఎస్ 09 ఈటి 9999 నెంబర్‌ను కైవసం చేసుకొనేందుకు గవి కన్‌స్ట్రక్షన్ అనే సంస్థ రూ. 10.05 లక్షలు చెల్లించింది.

తిరగబడకుంటే భవిష్యత్ లేదు

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు: కృష్ణయ్య

హైదరాబాద్, ఆంధ్రప్రభ: వెనుకబడిన తరగతుల వారు తిరగబడకపోతే భవిష్యత్తు ఉండదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య అన్నారు. రాజకీయ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ సంక్షేమ సంఘం విస్తృతస్థాయి సమావేశం బుధవారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో జరిగింది. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ సత్యనారాయణ, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ నీలవెంకటేష్, వేల్పుల భిక్షపతి, నర్సింహాగౌడ్, రామలింగం, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలన్నారు. 50 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. 69 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు ఇప్పటికీ రాజ్యాంగబద్ధ హక్కులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఇతర రాష్ట్రాల్లోనూ పర్యటించనున్నట్టు తెలిపారు.

భద్రాచలం ఆలయంలో కొత్త నిబంధనలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : భద్రాచలం ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నూతన ఆంక్షలను తీసుకొస్తూ ఆలయ పాలక మండలి నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న ఇష్టానుసార విధానాలకు చెక్ పెడుతూ భద్రతా చర్యలకు ప్రాధాన్యత తీసుకొచ్చారు. ప్రధానంగా ఇప్పటివరకు సెల్‌ఫోన్‌ను గుడిలోకి నేరుగా అనుమతించిన అధికారులు నేటి నుంచి ఈ విధానానికి స్వస్తిపలికారు. భక్తులు తమ బ్యాగులను కూడా గుడిలోకి తీసికెళ్లేందుకు నిరాకరించేలా నిబంధనలు తెచ్చారు. అయితే భక్తులు సెల్‌ఫోన్, లగేజీలను భద్రపర్చేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ నిబంధనలు ఈ నెల 16 నుండి అమలులోకి వస్తాయని ఆలయ ఈవో ప్రభాకర్ తెలిపారు.

తిరుపతి నుండి ఢిల్లీకి 'హమ్‌సఫర్'

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఢిల్లీ వెళ్లేందుకు పూర్తి ఏసీ బోగీలతో కూడిన ఎక్స్‌ప్రెస్ రైలు రాయలసీమ ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతుంది. తిరుపతి - జమ్మూతావి మధ్య హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ పేరుతో నడవనున్న ఈ రైలును రైల్వే మంత్రి సురేష్ ప్రభు గురువారం మధ్యాహ్నం ప్రారంభించనున్నారు. ఈ హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ (22705) ప్రతి మంగళవారం సాయంత్రం 5.10కి తిరుపతి నుండి బయలుదేరి గురువారం రాత్రి 9.10 గంటలకు జమ్మూతావి చేరుకుంటుంది. ఈ రైలు (22707) తిరిగి జమ్మూతావి నుండి ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం 11.20 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుపతి నుండి రేణిగుంట, రాజంపేట, కడప, తాడిపత్రి, గుత్తి, గుంతకల్, ఆదోని, మంత్రాలయం రోడ్డు, రాయచూర్ మీదుగా సికింద్రాబాద్ చేరుకుంటుంది. అక్కడి నుండి ఖాజీపేట, రామగుండం, నాగపూర్, ఢిల్లీ, అంబాలా, లూధియానా మీదుగా జమ్మూతావి వెళుతుందని దక్షిణ మధ్య రైల్వే తెలియచేసింది. విజయవాడలో జరిగే రైలు ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి సురేష్‌ప్రభు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించబోతున్న విజయవాడ - హౌరా సూపర్ ఫాస్టు ఎక్స్‌ప్రెస్ విజయవాడలో గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరి శుక్రవారం ఉదయం 8.15 గంటలకు హౌరా చేరుకుంటుందని దక్షిణ మధ్య రైల్వే తెలియచేసింది. ఈ ప్రారంభోత్సం రైలు రాజమండ్రి, విశాఖపట్టణం, విజయనగరం, భువనేశ్వర్, కటక్, ఖరక్‌పూర్ మీదుగా హౌరా చేరుకుంటుందన్నారు. ప్రతి ఆదివారం ఈ సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్ విజయవాడలో 23.005 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 18.30 గంటలకు హౌరా చేరుకుంటుంది.

బొగ్గు కొరతతో నిలిచిపోయిన కేటీపీపీ

- రెండు రోజులుగా ఉత్పత్తి నిలిచిపోయినా గోప్యమే
- బొగ్గు నిల్వలు తగ్గడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం
- తలనొప్పిగా మారనున్న సింగరేణి సమ్మె



భూపాలపల్లి, కెఎన్ఎన్ : అధికారుల అలసత్వంతో పాటు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా బొగ్గు అందక 600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంటులో ఉత్పత్తి నిలిచిపోయిన బాధ్యత రాహిత్యమైన ఘటన చోటుచేసుకున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం చెల్పూర్ శివారులోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు అందుబాటులో లేకపోవడం మూలంగా రెండు రోజులుగా 600 మెగావాట్ల విద్యుత్ ప్లాంటులో ఉత్పత్తి నిలచిపోయిన విషయం అధికారులు గోప్యంగా ఉంచారు. వాస్తవానికి కేటీపీపీలోని 500 మెగావాట్ల ప్లాంటుకు 7,500 మెట్రిక్ టన్నుల బొగ్గు 600 మెగావాట్ల ప్లాంటుకు 9,000 మెట్రిక్ టన్నుల బొగ్గు ప్రతి రోజు అవసరం. ఈ బొగ్గు ప్లాంటు అవసరాలు తీరాలంటే ప్రతి అర నిమిషానికి ఒక లారీ లోడు బొగ్గు రావాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం విద్యుత్ ప్లాంటులో 15 రోజులకు సరిపడే బొగ్గును నిల్వ చేసుకునే బాధ్యత సంబంధిత అధికారుల పైన ఉంది. అధికారుల నిర్లక్ష్యం మూలంగా బొగ్గు సేకరణపై సరైన విధంగా దృష్టిసారించక పోవడంతో వెలుగుల కేంద్రంలో ఉత్పత్తి నిలిచిపోయింది. తలాపునే సింగరేణి భూపాలపల్లి ఏరియా ప్రాజెక్టు ఉన్నప్పటికిని అక్కడి నుంచి సింగరేణికి సరిపడా బొగ్గును సరఫరా చేసే అవకాశాలను కేటీపీపీ అధికారులు సద్వినియోగం చేసుకోలేకపోవడంతో బొగ్గు సమస్య జఠిలమై ప్లాంటులో ఉత్పత్తి నిలిచిపోవాల్సి వచ్చింది. కేటీపీపీలో పని చేసే అధికారుల్లో సమన్వయం లేక బొగ్గును ప్లాంటుకు సరఫరా చేయించడంలో సంస్థాగత ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కేటీపీపీ అధికారులోనున్న విభేధాలను బొగ్గు సరఫరా చేసే కాంట్రాక్టర్లు ఆసరా చేసుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

ఈ నెల 15వ తేది నుంచి సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన సమ్మె కేటీపీపీకి తలనొప్పిగా మారనుంది. సింగరేణిలోని భూగర్భ, ఉపరితల బావుల్లో బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం 90 శాతం ఉండే అవకాశం లేదని దీనికి సమ్మె ఆటంకంగా మారుతుందని సింగరేణి వర్గాలు అంటున్నాయి. వాస్తవానికి కూడా సింగరేణి వ్యాప్తంగా గురువారం నుంచి నిర్వహించే సమ్మెలో 80-90 శాతం కార్మికులు పాల్గొనే అవకాశం ఉంది. ఈ దశలో కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు సరఫరా జరిగే అవకాశాలు శూన్యమని చెప్పవచ్చు. కేటీపీపీ మొదటి దశ ప్రారంభం నుంచి కూడీ గడిచిన ఆరు సంవత్సరాల్లో బొగ్గులేక విద్యుత్ ప్లాంటులో ఉత్పత్తి నిలచిపోయిన సంఘటన ఇదే మొదటిది. దేశ వ్యాప్తంగా కేటీపీపీ కి గడిచిన సంవత్సరాల్లో నెంబర్ వన్ ప్లాంటుగా ప్రశంసలందుకున్న సందర్భాలున్నాయి.

అయితే ప్లాంటు నిర్వహణలో నిర్లక్ష్యం, ముందస్తు జాగ్రత్త లేకపోవడం అధికారుల తప్పిదంగా బావించక తప్పడం లేదు. వాస్తవానికి ప్లాంటులో ఐదారు రోజులకు సరిపోను బొగ్గు నిల్వలు ఉన్నప్పటికిని 600 మెగావాట్ల ప్లాంటును షట్‌డౌన్ చేసి 500 మెగావాట్ల ప్లాంటులో మాత్రమే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. సింగరేణి కార్మికుల సమ్మె ఉధృతమైతే మరో నాలుగు రోజుల్లో 500 మెగావాట్ల ప్లాంటులో కూడా విద్యుత్ ఉత్పత్తి నిలచిపోయే అవకాశాలు ఉన్నట్లు ఇంజనీర్లు చర్చించుకుంటున్నారు.